Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 148 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 18 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

● ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



**న్యూఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్– ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకుముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్–జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

- రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి లోకేశ్

**అమరావతి, (రాజధాని వార్తలు):** మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ. 2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ. 2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్–1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్




రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## 16 మంది మావోల అరెస్ట్



- మావోయిస్టు పార్టీ కీలక లేఖ
- ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్‌లో 16 మంది అరెస్ట్
- అరెస్టులకు ఖండించిన మావోయిస్టు పార్టీ
- అధికార ప్రతినిధి జగన్ పేరుతో మావోయిస్టుల లేఖ

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో 16 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడంపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ అరెస్టులను ఖండిస్తూ కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. కకర్ బుడ్డి, బాబ్జీ పేట్ గ్రామాల సమీపంలో నిరాయుధంగా ఉన్న తమ వారిని అరెస్ట్ చేశారని లేఖలో ఆరోపించింది. ఈ చర్య తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వాతావరణానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన 'కగార్' యుద్ధానికి మద్దతు ఇవ్వొద్దని ఈ లేఖ ద్వారా మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'మావోయిస్టు ముక్త్', 'ప్రతిపక్ష ముక్త్' లక్ష్యాలతో ఈ యుద్ధాన్ని అమలు చేస్తోందని విమర్శించింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ' వంటి నినాదాలతో దేశంలోని ఇతర పార్టీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించింది. ఎన్నికల కమిషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ సంస్థలను కేంద్రం తన ఆధీనంలో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ అని లేఖలో పేర్కొంది.

## గ్రామస్థాయి సామర్థ్యాల పెంపునకు కృషి




- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచన

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. 5వ జిల్లా కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు. 1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నామన్నారు. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించామని..గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దృష్టి సారించామని చెప్పారు. గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాల పెంపు కోసం కృషి చేయాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధిపైనా కలెక్టర్లు దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.

## వృద్ధి లక్ష్యాన్ని 17,11 శాతంగా పెట్టుకున్నాం

- ● 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల
- ● లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి
- ● కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు సూచన



**అమరావతి, (రాజధాని వార్తలు):** వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్ధ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్పకాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10–15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్‌లాంటి పది సూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకో వటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్‌లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు. దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు.

60–70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్ల లోని సూర్యలంకలాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ఎఎన్ఆర్ కాలేజీకి నాగార్జున రూ. 2 కోట్ల విరాళం

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యా ర్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుఫున రూ. 2 కోట్లను అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము, కళాశాల




యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాత స్టైఫండ్‌ను పెంచాలని విజ్ఞప్తి...'రాజధాని వార్తలు' వార్తకు స్పందించిన రాష్ట్రప్రభుత్వం

- నెలకు రూ. 12 వేలు ఇవ్వాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి

**అమరావతి, (రాజధాని వార్తలు):** "పాత స్టైఫండ్‌ను పెంచాలని విజ్ఞప్తి" వార్తను ప్రచురించిన రాజధాని వార్తలకు స్పందించి నెలకు రూ 12 వేలు ఇవ్వాలని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. 16- 12-2025 న జరిగిన 5757 మంది పోలీసు కానిస్టేబుల్ నియామక పత్రాల అందజేత సమావేశంలో ముఖ్యమంత్రిపై కానిస్టేబుల్ ట్రైనీలకు స్టైఫండ్‌ను నెలకు ప్రస్తుతమున్న 4500 నుండి 12 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

**పాత స్టైఫండ్‌ను పెంచాలని విజ్ఞప్తి**

విజయవాడ/అమరావతి (16-12-2025): గత ప్రభుత్వం 5800 మంది పోలీసు కానిస్టేబుళ్లను నియమించినట్లు మా దృష్టికి వచ్చింది. వివిధ కోర్టు కేసుల పరిష్కారం తర్వాత, వారు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తమ 9 నెలల శిక్షణకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం వారికి రూ. 4500.00 నామమాత్రపు స్టైఫండ్ చెల్లిస్తున్నారు, దీనిని 13 సంవత్సరాల క్రితం నిర్ణయించారు. గత 13 సంవత్సరాలలో ప్రభుత్వ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరి జీతాలు సుమారు 3 రెట్లు పెరిగాయి. హోంగార్డులకు కూడా రూ. 21000.00 చెల్లిస్తున్నారు. కానీ పోలీసు శిక్షణార్థులకు ఇచ్చే స్టైఫండ్‌ను మాత్రం పాత పద్ధతిలోనే రూ. 4500.00 గానే ఉంచారు. మీరు గమనించినట్లయితే, వారికి భోజనం ఖర్చులు నెలకు 6000, ఇతర శిక్షణ, ఇతరత్రా ఖర్చుల కోసం నెలకు రూ. 10000.00 కంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. ఈ నేపథ్యంలో హోం శాఖ స్టైఫండ్‌ను కనీసం నెలకు రూ. 12500.00కు పెంచాలని ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేసింది. ఇది ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. ఈ పోలీసు శిక్షణార్థులు ఒంటరి వారు కాదు, వారికి కుటుంబాలు కూడా ఉన్నాయి. హోంగార్డుల వేతనానికి సమానంగా, అంటే రూ. 21000.00 నెలవారీ స్టైఫండ్ చెల్లించాలని శిక్షణార్థులు ప్రార్థిస్తున్నారు.

# ఘనంగా కురసాల కన్నబాబు జన్మదిన వేడుకలు



విజయనగరం, (రాజధాని వార్తలు): విజయనగరం వైష్ణవ వీధిలో గల పేర్ల రామ్మూర్తి శెట్టి విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో ఉత్తరాంధ్ర వైసీపీరీజినల్ కో- ఆర్డినేటర్ కురసాల కన్నబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలను ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సీ.పి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్కూల్ పిల్లలు మధ్య కేకు కటింగ్ చేసి పిల్లలు అందరికీ తాను స్వయంగా కేకు తినిపించి, చాక్లెట్స్, బిస్కెట్స్, స్వీట్స్ అందరికీ పంచి కొంతసేపు వారితో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సోల్జర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్‌తో పోలీసు సేవలు మరింత సులభతరం : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విజయనగరం, (రాజధాని వార్తలు): డిజిటల్ పాలనలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, త్వరితంగా మరియు పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. డిజిటల్ పాలనలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా మరియు వేగవంతంగా అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు సులభంగా తక్షణమే ఇంటివద్ద నుండే పోలీసు సేవలను పొందవచ్చునన్నారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు పోలీసు శాఖ సేవలైనటువంటి ఎఫ్ఐఆర్, ఎఫ్ఐ ఆర్ ప్రస్తుత స్థితి, ఈ-చలాన్ వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్కు వెళ్ళకుండానే సులభంగా పొందవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందుటకు ప్రజలు ముందుగా 9552300009 సెల్ నంబరును వారి మొబైల్




ఫోనులో సేవ్ చేసుకొని, ఆ నంబర్కు "Hi" అని మెసేజ్ చేయగానే వివిధ రకాల ప్రభుత్వ సేవలు వివరాలు మొబైల్కు వస్తాయన్నారు. అందులో పోలీసుశాఖ సేవలను ఎంచుకొని, ఎఫ్ఐఆర్, ఎఫ్ఐఆర్ స్థితి, ఈ-చలాన్ వివారాలు సులభంగా ఇంటివద్ద నుండే పొందవచ్చునన్నారు.

# విజయవంతమైన ప్రజా ఉద్యమం

## - వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు




విజయనగరం, (రాజధాని వార్తలు): ప్రజల సాక్షిగా మెడికల్ కళా శాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజాఉద్యమం విజయవంతమైందని వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివా సరావు పేర్కొన్నారు. ఈరోజు ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉచిత విద్య, వైద్యం పొందే హక్కు ప్రజలకు ఉందని, అటువంటి విద్యను కూటమి ప్రభుత్వం కార్పొ రేట్లకు దారాదత్తం చేస్తుంటే ప్రతిపక్షంగా వైసిపి చూస్తూ ఊరు కోబోదని హెచ్చరించారు. అందులో భాగంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రజలు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి సంతకాలు చేసి తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారన్నారు. ప్రజల నిర్ణయాన్ని గౌరవించకుండా ఈ జిల్లా మంత్రి చేసిన అవగాహన రాహిత్యపు వ్యాఖ్యలు బాధాకరమ న్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే వైద్యాన్ని శంషాబాద్ ఎయిర్పోర్ట్ తో పోల్చడం శోచనీయమన్నారు. మంత్రి స్వయంగా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విషయం మరచిపోయి ఈవి ధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామన్న మంత్రి మాటలు అసత్యాలని తేల్చి చెప్పారు. ఏదన్నా మాట్లాడే ముందు విషయంపై అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేసారు. ఇప్పటికైనా ప్రజల కోసం పని చేయాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణ యం మార్చుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శులు కెవి సూర్యనారాయణ రాజు, నెక్కల నాయుడు బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, జిల్లా ప్రచార కమిటీ విభాగ అధ్యక్షులు వల్లి రెడ్డి శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలి

## - విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి : జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్





విజయనగరం, (రాజధాని వార్తలు): పర్యావరణ పరిరక్షణ కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం, ఆ కమిటీ ఛైర్‌పర్సన్, జెసి సేధుమాధవన్ అధ్యక్షతన మంగళవారం తన ఛాంబర్‌లో జరిగింది. జిల్లాలోని మున్సిపల్ ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించా రు. నాలుగు మున్సిపాల్టీల్లో తీసుకున్న చర్యలను కమిటీ కన్వీనర్, విజయనగరం కమిషనర్ పి.నల్లనయ్య వివరించారు. ఈ సంద ర్భంగా జెసి మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు విస్తృతంగా తనిఖీలను నిర్వహించాలని ఆదేశిం చారు. మొదటిసారి జరిమానా విధించడంతోపాటు, వారికి అవగాహన కల్పించాలని సూచించారు. రెండోసారి కూడా దొరి కితే జరిమానా భారీగా విధించాలని, అవసరమైతే ట్రేడ్ లైసెన్సు రద్దులాంటి చర్యలను కూడా తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయారుచేస్తే, ఆ కంపెనీలపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దాడులు చేసే అధికా రుల బృందాలకు కూడా శిక్షణ ఇవ్వాలని చెప్పారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులను అందుబా టులో ఉంచాలని, వీటిని తయారుచేసే కంపెనీలను రాయితీలను ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణ అనుకూల వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయా లని జెసి కోరారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు పి.నల్లనయ్య, ఎ.రామచంద్రరావు, ఎల్.రామలక్ష్మి, జనార్ధనరావు, పర్యావరణ ఇంజనీర్ సరిత, పరిశ్రమలశాఖ మేనేజర్, ఇతర శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా కురసాల కన్నబాబు జన్మదిన వేడుకలు

## - డెఫ్ & డంబ్ స్కూల్‌లో ఉత్తరాంధ్ర వైసీపీరీజినల్ కో ఆర్డినేటర్ జన్మదిన వేడుకలు జరిపిన మన సిరమ్మ





విజయనగరం, (రాజధాని వార్తలు): విజయనగరంలోని వైష్ణవ వీధిలో గల డెఫ్ & డంబ్ స్కూల్‌లో ఉత్తరాంధ్ర వైసీపీ రీజినల్ కురసాల కన్నబాబు జన్మదిన వేడుకలు సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సీ.పి సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ మంగళవారం మధ్యాహ్నం స్కూల్ పిల్లలు మధ్య కేకు కటింగ్ చేసి పిల్లలు అందరికీ తాను స్వయంగా కేకు తినిపించి, చాక్లెట్స్, బిస్కెట్స్, స్వీట్స్ అందరికీ పంచి కొంతసేపు వారితో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్ర మంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సోల్జర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు "కొర్ర పవన్"

గజపతినగరం, (రాజధాని వార్తలు): మండలంలోని గంట్యాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కొర్రా పవన్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి.వి.ఎస్.ఎన్ రాజు మంగళవారం తెలిపారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీల్లో విజయనగరం జిల్లా జట్టుకు పవన్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అలమండ ఝాన్సీ, ఫిజి కల్ డైరెక్టర్ పీ.వీ.ఎస్.ఎన్.రాజు, ఉపాధ్యాయులు పవన్‌ని అభినందించారు.



# అందుబాటులోకి 100 పడకల ఆసుపత్రి

## - సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి "కొండపల్లి శ్రీనివాస్" వెల్లడి





గజపతినగరం, (రాజధాని వార్తలు): గజపతినగరం నియోజకవర్గ ప్రజలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుభవార్త చెప్పారు. మరి కొద్ది రోజుల్లో గజపతినగరం ఏరియా ఆసుపత్రి అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మంత్రి కొండ పల్లి శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, కాంట్రాక్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భవన నిర్మా ణాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పెండింగ్లో ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, అతి త్వరలో ఆసుపత్రి ప్రారం భానికి సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణం, ఆసు పత్రిలో అందిస్తున్న సేవలు, ప్రారంభోత్సవానికి ఉన్న అడ్డం కులు, వాటి పరిష్కారం తదితర అంశాలపై ఈ సమీక్ష సమావే శంలో చర్చించారు. ఏపీఎంఎస్ఐడిసి అధికారులు ఆసుపత్రి నిర్మాణం మొత్తం పూర్తయిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు వివరిస్తూ, విద్యుత్ ట్రాన్స్ పార్మర్, మోటార్ ఏర్పాటు మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వెంటనే మంత్రి కొండపల్లి శ్రీని వాస్ ఆసుపత్రి ప్రారంభానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని ఎపిడిసిఎల్ సిఎండి పృధ్వి చంద్రతో ఫోన్లో మాట్లాడారు. ఈ సమీక్ష సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, కాంట్రాక్టర్ తది తరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలి : జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్

విజయనగరం, (రాజధాని వార్తలు): పర్యావరణ పరిరక్షణ కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ అధికారులకు ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం, ఆ కమిటీ ఛైర్‌పర్సన్, జెసి సేధుమాధవన్ అధ్యక్షతన తన ఛాంబర్‌లో నిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు తీసుకో వాల్సిన చర్యలపై చర్చించారు. నాలుగు మున్సిపాల్టీల్లో తీసుకున్న చర్యలను కమిటీ కన్వీనర్, విజయనగరం కమిషనర్ పి.నల్లనయ్య వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు విస్తృతంగా తనిఖీలను నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. మొదటిసారి జరిమానా విధించడంతోపాటు, వారికి అవగాహన కల్పించాలని సూచించారు. రెండో సారి కూడా దొరికితే జరిమానా భారీగా విధించాలని, అవసరమైతే ట్రేడ్ లైసెన్సు రద్దులాంటి కఠినమైన చర్యలను కూడా తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయారు చేస్తే, ఆ కంపెనీలపైనా కఠిన చర్యలు తీసుకోవాల




న్నారు. దాడులు చేసే అధికారుల బృందాలకు కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులను అందుబాటులో ఉంచాలని, వీటిని తయారు చేసే కంపెనీలను రాయితీలను ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు పి. నల్లనయ్య, ఎ.రామచంద్రరావు, ఎల్.రామలక్ష్మి, జనార్ధనరావు, పర్యావరణ ఇంజనీర్ సరిత, పరిశ్రమలశాఖ మేనేజర్, ఇతర శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నగరంలో ఆపరేషన్స్ లంగ్స్ 2.0 లో ఆక్రమణల తొలగింపుల కొనసాగింపు

## - జీవీఎంసీ పరిధిలో మంగళవారం 281 ఆక్రమణల తొలగింపు
## - జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అన్ని జోన్లలో ఆపరేషన్ లంగ్స్ 2.0లో భాగంగా 281 ఆక్రమణలను మంగళవారం తొలగిం చడం జరిగిందని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలి పారు. మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నగర పరిధిలో ప్రజలు సురక్షితంగా ఫుట్ పాతులపై నడక సాగించేందుకు, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా రోడ్లు, జంక్షన్ల వద్ద వాహనాల రాకపోకలకు అడ్డంకులు లేకుండా సురక్షిత రవాణా కోసమై జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా అన్ని జోన్లలో రోడ్లపై జంక్షన్లలో ఆక్రమణలు తొలగిం చడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. తొలగించిన ఆక్రమణలను ఈ క్రింద పొందుపరచడమైనది. 1వ జోన్ పరిధిలో మంగమారిపేట నుండి భీమిలి బీచ్ రోడ్డు వరకు 13 ఆక్రమణలు, 2వ జోన్ పరిధిలో కార్ షెడ్ జంక్షన్ నుండి పీఎం పాలెం ఆఖరి బస్ స్టాప్ వరకు 18 ఆక్రమణలు, 3వ జోన్ పరిధిలో రామా టాకీస్ నుండి సత్యం జంక్షన్ వరకు, సత్యం జంక్షన్ నుండి ఏఎస్ఆర్ విగ్రహం వరకు, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ రోడ్డు నుండి పోర్ట్ స్టేడియం వరకు, ఎన్ఆర్ఐ హాస్పిటల్ నుండి గురుద్వార్ జంక్షన్ వరకు 83 ఆక్రమణలు, 4వ జోన్ పరిధిలో అగర్వాల్ హాస్పిటల్ నుండి ఎస్టీ ఆంతోనీ స్కూల్ వరకు 33 ఆక్రమణలు, 5వ జోన్ పరిధిలో అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు నుండి రైల్వే న్యూ కాలనీ వరకు 40 ఆక్రమణలు, 6వ జోన్ పరిధిలో బీసీ రోడ్డు జంక్షన్ నుండి గంగవరం పోర్టు రోడ్డు వరకు, శ్రీనగర్ జంక్షన్ నుండి దుర్గా నగర్ రోడ్డు వరకు, అగనంపూడి జంక్షన్ నుండి విశాఖ స్టీల్ జనరల్ హాస్పిటల్ వరకు 67 ఆక్రమణలు, వెస్ట్ జోన్ పరిధిలో మల్కాపురం నుండి కోరమండల్ గేట్ వరకు 12 ఆక్రమణలు, 8వ జోన్ పరిధిలో వ్యాపకుంట జంక్షన్ నుండి చిన్న ముషిడివాడ జంక్షన్ వరకు 15 ఆక్రమణలతో కలిపి మొత్తం 281 ఆక్రమణలు తొలగించడం అయినదని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా జోన్ల కమిషనర్లు, సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రాంత సర్వతోముఖాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలో జీఎంఆర్, మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్టును ప్రారంభించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ మధ్యనే కాగ్నిజెంట్ కంపెనీకి శంకు స్థాపన చేసిన చంద్రబాబు లోకేష్. విశాఖపట్నంలో మంత్రివర్యులు లోకేష్‌ని కలిసి కృతజ్ఞతాభినందనలు తెలియజేసిన ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ యాత. ఉత్త రాంధ్రలో 16 వేల కోట్లతో సిఫి డేటా సెంటర్‌ను ప్రారంభి స్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఇదేవిధంగా గూగుల్ డేటా సెంటర్ 87,500 కోట్లతో మరియు టిసిఎస్ లక్ష కోట్లతో టిసిఎస్ డేటా సెంటర్లు విశాఖలో ప్రారంభించడం అభినం దనీయం. వీటికి అనుసంధానంగా చాలా కంపెనీలు ఉద్యోగ ఉపాధి కల్పన గురించి రాబోతున్నాయి అని అదేవిధంగా వెనకబ డిన ఉత్తరాంధ్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీ ఎత్తున లభిస్తాయని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి నుండి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. మరియు స్పెషల్ డిఎస్సీ ప్రకటించినందుకు పోలీస్ శాఖలో 11639 పోస్టు భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలని డీజీపీకి ఆదేశాలు ఇచ్చిన, నారా లోకేష్‌కి ధన్యవాదాలు. జగన్ ఐదు సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగులు ఉద్యమాలకే పరిమితం అయ్యారు అని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ యాత అన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టిన జగన్‌ను చిత్తుగా 11 సీట్లుకు పరిమితం చేసి ఓడించాం డీఎస్సీలో మూగ, చవిటి, కంటి చూపు ఇబ్బంది ఉన్నవారికి, మెంటల్లి రిటార్డేషన్, ఇంటెలిట్యువల్ డిజేబులిటీ, స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబులిటీ మరియు ఆటిసం ఇబ్బందులతో ఉన్నవారికి పాఠాలు బోధించ డానికి స్పెషల్ డిఎస్సి 2018లో నారా చంద్రబాబునాయుడు 860 స్పెషల్ డిఎస్సి పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ తరు వాత జగన్ ఐదు సంవత్సరాల కాలంలో నిరుద్యోగులు ఆవేదన తోటే మగ్గిపోయి నిరాహార దీక్షలతో నిరసనలమయం అయ్యారు. ఈ విషయాలను గమనించిన నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారు. ఇటీవల ఆయన విశాఖకి వచ్చినప్పుడు స్పెషల్ డిఎస్ ఇవ్వాలని కోరిన దానికి వెంటనే ఆయన స్పందించి స్పెషల్ డిఎస్సికి సంబంధించి 2025 నవంబర్లో టెట్ నిర్వహిస్తామని, 2026 జనవరిలో స్పెషల్ డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి మార్చ్ నెలలో పరీక్షలు నిర్వహిస్తామని లోకేష్ తెలియజేయడం మా అందరికీ ఆనందంగా ఉంది. ఉత్తరాంధ్ర ఉత్తరాంధ్ర ప్రజల తరపున ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున లోకేష్ బాబుకి మరియు సీఎం నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతాభినందనలు పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నాం.

# ఆటోలకు త్వరలో సీరియల్ నంబర్లును ఏర్పాటు చేస్తాం : ట్రాఫిక్ సిఐ సిహెచ్. నూరి నాయుడు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం పట్టణంలోని ఆటో యూనియన్స్, వివిధ ఆటో స్టాండుల నాయకులతో విజయనగరం ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ పోలీసు స్టేషను వద్ద సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ సిహెచ్. నూరి నాయుడు మాట్లాడుతూ విజయనగరం పట్టణం లోని ఆటోలను క్రమబద్ధీకరించేందుకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశాలతో ప్రత్యేకంగా నంబర్లును ఇవ్వనున్నా మన్నారు. ఆటో డ్రైవర్లుపై నిఘా పెట్టేందుకు, ఆటో డ్రైవర్లు భద్రత ప్రమాణాలు, రహదారి భద్రత పాటించే విధంగా సీరియల్ నంబర్లు ఇవ్వడం ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఎవరరైనా ఆటోలో ప్రయాణించే వ్యక్తులు పొరపాటున తమ విలువైన బ్యాగులు, వస్తువులు మరిచిపోయినప్పుడు, సదరు ప్రయాణికులు ఆటోలను సులువుగా గుర్తించేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సీరియల్ నంబరు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఈ నంబర్లును ఇచ్చే సమయంలో ఆటోల రికార్డులు, వాటిని నడిపే డ్రైవర్లు, యజమానుల వివరాలను రికార్డుల్లో భద్రపరుస్తామన్నారు. ఈ సీరియల్ నంబరును చూసిన వెంటనే సదరు ఆటో ఏ స్టాండునకు చెందినది. యజమాని ఎవరు, డ్రైవరు ఎవరన్న విషయాలను సులువుగా తెలుసుకోవ చ్చునన్నారు.

# చెరలో ఉన్న మత్స్యకారులపై కూటమి నిర్లక్ష్యం

## - తొమ్మిది కుటుంబాలకు అండగా నిలిచిన వాసుపల్లి
## - బాధిత కుటుంబాలకి రూ. 45,000లు, రైస్ బ్యాగ్లు అందజేత



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** బంగ్లాదేశ్‌లో చిక్కుకుపోయిన నెల్లిమర్లకు చెందిన 9 మంది మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే రూ.5లక్షలు నష్టపరిహారం ఇచ్చి ధైర్యం, భరోసా కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆశీల మెట్ట కార్యాలయంలో 9 మత్స్యకార బాధిత కుటుంబాలకు వాసుపల్లి గణేష్ కుమార్ సొంత నిధులతో ఒక్కో కుటుంబానికి రూ.5000లు చొప్పున రూ.45,000లు అందించడంతో పాటు 25 కేజీల రైస్ బ్యాగ్‌ను ఇచ్చి దాతృత్వం చాటుకున్నారు. సాధక బాధలు తెలిసిన తోటి మత్స్యకారుడిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్ననన్నారు. మిత్ర దేశంలో బందీగా ఉన్నవారిని విడిపిం చడానికి చంద్రబాబుకి మా మత్స్యకారులంటే నిర్లక్ష్యమా? చేతకాని తనమా? అని వాసుపల్లి సూటిగా ప్రశ్నించారు. వైసీపీ హయంలో శత్రుదేశంలో బంధిగా ఉన్న 20మంది మత్స్యకారు లను పాకిస్తాను చెర నుండి విడిపించి ఫ్లైట్‌లో తీసుకుని వచ్చి తీసుకువచ్చి ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు తక్షణ సాయం అందించిన మత్స్యకార పక్షపాతి జగన్ మోహన్ రెడ్డి అని వాసు పల్లి గుర్తు చేశారు. కనీసం నెల్లిమర్ల జనసేన ఎంఎల్ఏ నిస్సిగ్గుగా మాటాడటం సరికాదన్నారు. జనసేన అదినేత పవన్ కళ్యాణ్ అసలు మత్స్యకారులు ఇంత కష్టంలో ఉంటే కనీసం నోరు మెదపక పోవడం సిగ్గుచేటు అన్నారు. కూటమిలో ఉన్న భాగస్వా మ్యంగా ఉన్న బీజేపీ కేంద్ర మంత్రికి చంద్రబాబు ఒక ఫోన్ చేస్తే సమస్య కదిలిఉండేది. కనీసం వారిపై కదలిక లేకపోవడం చంద్రబాబు మత్స్యకారులపై చిన్న చూపుకి నిదర్శనం అన్నారు. 950 కిలోమీటర్లు తీర ప్రాంతం ఉన్న మనకీ ఎందుకింత దౌర్భాగ్యమన్నారు. బోర్డర్ దాటకుండా అలెర్ట్ చేసే అడ్వాన్స్ టెక్నాలజీ మనదేశంలోని మాత్రమే లేకపోవడం బాధాకరమ న్నారు. ఇప్పటికైన మత్స్యకారులకు మౌలిక వసతులతో పాటు ఇటువంటివి పునరావృతం కాకుండా కేంద్రం వారికి అండగా నిలవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ద్వారా 9 మంది మత్స్యకార కుటుంబాలకి న్యాయం జరిగేలా వైసీపీ అండగా ఉంటుందని వాసుపల్లి స్పష్టం చేశారు. చెర నుండి విడుధలయ్యే వరకు వారికి రేషన్ కూడా అందిస్తానని వాసుపల్లి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరినమ్మ గుడి చైర్మన్ లండ రమణ, జిల్లా జనరల్ సెక్రటరీ గంగల్ల రామరాజు, జిల్లా సెక్రటరీ బొడ్డు ఆనంద్, బర్రి కొండలరావు, 37 వార్డ్ ప్రెసిడెంట్ ఆకుల యెషు, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ గుంటూ ఆనంద్, చోడిపిల్లి శివ, వాసుపల్లి ధనరాజు, జిల్లా వాలంటరీ విభాగం వైస్ ప్రెసిడెంట్ దూడ అప్పారావు, జిల్లా బీసీ సెల్ సెక్రటరీ దూడ తాతారావు, చేపల నూకరాజు (బుడ్డి), వేణు, కంటుముచ్చు సాగర్, చేపల ప్రసాద్, చేపల సతీష్, 30వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ సూరని రాము, దూడ అప్పలరాజు, 38 వ వార్డ్ ప్రెసిడెంట్ గురజాపు రవి, 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, స్టేట్ మేధావుల విభాగం సెక్రెటరీ ఈతలపాక విజయ్, చేపల రాజు, సారిపిల్లి అరుణ, చింతకాయల వాసు జిల్లా సౌత్ మత్స్యకారులు నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 32వ వార్డుకు చెందిన కె.వెంకట మోహన్ రెడ్డి అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దక్షిణ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అందజేశారు. వెంకట మోహన్ రెడ్డికి ఊపిరితిత్తులలో నీరు పట్టేయడంతో అతనికి వైద్యం చేయడం జరిగింది. ఈ నిమిత్తం లక్ష ఇరవై వేల రూపా యల చెక్కును అతనికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ సక్రమంగా అమలు చేస్తూ ప్రజలు సంతోషంగా ఉండే విధంగా అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు. డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మోహన్ రెడ్డి వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్ష ఇరవై ఆరువేల రూపాయల చెక్కును అందజే యడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమర్థ నాయక త్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు వెళు తుందన్నారు.



ఈ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల క్షేమం కోసమే పనిచేస్తుందని వెల్లడించారు. తమ వార్డు అభివృద్ధి విషయంలో అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# 48వ వార్డు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో పాల్గొన్న గంకల కవిత అప్పారావు యాదవ్

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48 వార్డు కొండవాలు ప్రాంతంలో 48వ వార్డు కార్పొరేటర్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు మంగళవారం నాడు ఉదయం నుంచి రాత్రి వరకు పై ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులో రోడ్లు, కాలువలు, మెట్లు, అవసరం ఉన్న ప్రాంతాలను పరిశీలించి వాటికోసం కౌన్సిల్‌లో చర్చిస్తామని, వీధి దీపాలు వెలగని ప్రాంతాలను గుర్తించి సంబంధిత అధికారితో మాట్లాడి పరిష్కారం చూపమని కోరారు. ఈ సందర్భంగా కొండ వాలు ప్రాంత ప్రజలు ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. వార్డులో 24ఐ7 కోసం తవ్విన గుంతలను పూడ్చాలని, రోడ్లు, కాలువలు మరమ్మత్తులకు గురి అయ్యాయని వాటి స్థానంలో నూతనంగా నిర్మించాలని ప్రజలు నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. త్వరలో ప్రజల సమస్యలను పరిష్కారిస్తామని గంకల హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48 వ వార్డులో సమస్యలపై పర్యటన చేయడం జరిగిందని వార్డులో ఉదయం నుంచి రాత్రి వరకు పర్యటన చేసి ప్రజలు సమస్యలపై పిర్యాదు స్వీకరించడం జరిగిందని, అందులో కొన్ని తక్షణమే పరిష్కారం చూపుడం జరిగిందని, మరి కొన్ని విషయాలు పై పరిష్కారం చూపమని అధికారులను కోరడమైనదని, కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని వచ్చిన పిర్యాదుపై రాత్రి వరకు గ్రామంలో పర్యటన చేసి పని చేయని వీధి దీపాలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం చూపమని కోరడమైనదని అన్నారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజలకు ఉన్న సమస్యలపై పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన అన్నారు. వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చిన అన్ని వేళలో అందుబాటులో ఉంటానని ఇటు వంటి సమస్య వచ్చినా తక్షణమే తనను సంప్రదించాలని గంకల కవిత అప్పారావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటన చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నటువంటి గంకల కవిత అప్పారావు యాదవ్ పని తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.



# మాధవ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సినీ జూనియర్ డూప్ కళాకారులను అభినందించిన అమరావతి కృష్ణారెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని మైపాడు గెట్ డీజీపీ కళ్యాణమండపం నందు మంగళవారం స్టేట్ అసోసియేషన్ డిసి మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డూప్ హీరోలు ఎంట్రీతో అదరగొట్టిన బాలకృష్ణ చిరంజీవి పవన్ కళ్యాణ్ వీళ్ళ మధ్యలో నెల్లూరు 25 కళా సంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి ఎంట్రీ అయ్యారు. నెల్లూరు మాధవ్ ఈవెంట్ సాధనలో దూపు హీరోస్ మాధవ్ ఈవెంట్స్‌లో కల్చలర్ నెల్లూరు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్టేట్ అసోసియేషన్ డిసి మీటింగ్ నెల్లూరు నగరంలో డి జి పి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. దూప్ హీరోస్ చిరంజీవి బాలకృష్ణ పవన్ కళ్యాణ్ ప్రేక్షకులకు రియల్ హీరోలులాగా కనిపించడంతో ప్రేక్షకులు ఆనందం వ్యక్తం చేశారు. దూప్ హీరోలను తీసుకొచ్చినందుకు అమరావతి కృష్ణారెడ్డి మాధవ్ ఈవెంట్స్ అధినేత మాధవ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే కళాకారులను ప్రభుత్వం గుర్తించి వాళ్లను ఆదుకోవాలని అన్నారు. మా కళా సంఘాల తరపున సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఆంధ్ర తెలంగాణలో నెంబర్ 1 ఈవెంట్‌గా దూసుకుపోతుంది అని దూప్ కళాకారులు అందరూ మాధవ్‌ని అభినందించారు.

# సంపాదకీయం

## జాతి నిర్మాణ స్ఫూర్తినివ్వని సంవాదాలు

'వందేమాతరం ఒక గీతం కాదు. జాతి నిర్మాణంలో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించేలా ప్రజలను పురిగొలిపే చైతన్య శక్తి అది. ఆత్మనిర్భర్ భారత్ కలను సాధించేందుకు ఆ గీతం ఎనలేని ప్రేరణ కలిగిస్తుంది..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. 'వందేమాతరం భారతదేశ ఆత్మ. ప్రతి భారతీయుడు దాన్ని సగర్వంగా గానం చేస్తాడు..' అని కాంగ్రెస్ నేత ప్రియాంకాగాంధీ అన్నారు. వందేమాతరం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల్లో ఆసక్తికరమైన చర్చ జరిగింది. ప్రతి రోజూ ఉభయ సభలు గందరగోళం మధ్య వాయిదా పడుతున్న తరుణంలో స్వాతంత్ర్యోద్యమంలో భారతీయులను ఉత్తేజపరిచి, అమర త్యాగాలకు స్ఫూర్తి కలిగించిన బంకించంద్రుని అజరామర గీతంపై పార్లమెంటులో చర్చ జరగడం ఒక సంతోషకరమైన పరిణామం. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరిట ఓట్ చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఈ శీతాకాల సమావేశాలను తొలి రెండు రోజులు అడ్డుకున్నాయి. ఆ తర్వాత వందేమాతరంపై ప్రతిపక్షాలు చర్చకు అంగీకరించినందుకు ప్రతిఫలంగా ప్రభుత్వం ఎన్నికల సంస్కరణలపై రెండు రోజుల పాటు చర్చకు ఆమోదించింది. ఆ విధంగా 'సర్'పై విపక్షాలు అభ్యంతరాలు లేవనెత్తేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. వందేమాతరం, ఎన్నికల సంస్కరణలపై ఇరు పక్షాలకు చెందిన నాయకులు వాడిగా, వేడిగా చర్చలు జరపడం పార్లమెంటు పట్ల ప్రజల ఆసక్తిని పెంచిందనే భావించాలి. పార్లమెంటు అనేదే చర్చలకు వేదిక. ప్రభుత్వం తలుచుకుంటే పార్లమెంటులో చర్చలు జరిగేందుకు ఆస్కారం ఉన్నదని ఈ సమావేశాలు నిరూపించాయి. వందేమాతరంపై చర్చ జరగడం వల్ల తమకు ప్రయోజనం ఉంటుందని బీజేపీ అగ్రనేతలు భావించడమే ఇందుకు కారణం. ఈ చర్చల ప్రమాణాలు మాత్రం అంత గొప్పగా ఏమీ లేవు. వందేమాతరం ప్రాధాన్యాన్ని ఈ దేశంలో అన్ని రాజకీయ పార్టీలు గుర్తించినందు వల్ల దాని ఘనతను కీర్తిస్తూ ప్రజలకు కలిసికట్టుగా ఒక స్ఫూర్తిని కలిగించేందుకు ఆరోగ్యకరమైన చర్చ జరగాలని ప్రభుత్వం భావించినట్లు కనపడలేదు. ఉభయ సభలు వందేమాతరం స్ఫూర్తితో దేశం ఏ విధంగా పయనించాలన్న విషయమై ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి ఉంటే ఆ గీతాన్ని తగిన విధంగా గౌరవించినట్లుండేది. ఇరుపక్షాల నేతలు వందేమాతరం గీత ప్రాశస్త్యాన్ని వివరిస్తూనే ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ముస్లింలను బుజ్జగించేందుకు ఈ గీతాన్ని కుదించివేశారని బీజేపీ విమర్శిస్తే, బెంగాల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హిందూ, ముస్లిం విద్వేషాలను రెచ్చగొట్టేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ విమర్శించింది. బహిరంగసభల్లో ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకున్నట్లుగా వందేమాతరం వంటి ప్రభావశీల గీతంపై రాజకీయ చర్చ జరగడం విషాదకరం. ఆ జాతీయ గీతంపై ఆర్ఎస్ఎస్ నేత రాంమాధవ్ రాసిన ఒక వ్యాసంలో పాకిస్థాన్‌ను లౌకిక దేశంగా రూపొందించడంలో జిన్నా విఫలమయ్యారని, అయితే హిందూ, ముస్లింలు పరస్పరం సౌభ్రాతృత్వంతో సహజీవనం చేసే దేశాన్ని నిర్మించడంలో గాంధీ విజయవంతం అయ్యారా లేదా మనం ప్రశ్నించుకోవాలని ఆయన అన్నారు. అత్యంత బలహీనులకు కూడా అత్యంత బలవంతులైన వారికి ఉండే శక్తి లభించాలని గాంధీజీ ఆశించినట్లు ఆయన పేర్కొన్నారు. మరిఅ లాంటి పరిస్థితులు మన దేశంలో ఉన్నాయా? ప్రధానమంత్రి అన్నట్లు వందేమాతరం గీతం స్ఫూర్తితో ప్రతి భారతీయుడూ కృషి చేసి ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశం పయనించేలా చేస్తే మంచి పరిణామమే. అయితే వందేమాతరం ప్రభావం ఇవాళ దేశంలో అన్ని రంగాల్లో చూపే అవకాశం ఉన్నదా అన్నది చర్చనీయాంశం. గత కొన్ని నెలలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశాన్ని అనేక రకాలుగా అవమానిస్తున్నారు. సరిహద్దుల్లో అలజడి సృష్టిస్తున్న చైనా అవకాశం లభించినప్పుడల్లా అరుణాచల్‌ప్రదేశ్‌ను వివాదాస్పద ప్రదేశంగా చిత్రిస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత కూడా పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని నిలిపివేయలేదు. భారతదేశానికి విశ్వగురు స్థానం లభించేందుకు మోదీ తీవ్ర కృషి చేసినప్పటికీ ఇవాళ విదేశాంగ విధానం అనేక అగ్నిపరీక్షల నెదుర్కొంటూ చరిత్ర మలుపులో దిక్కుతోచని స్థితిలో ఉన్నది. దక్షిణాఫ్రికాలో జరిగిన జీ-20 సమావేశాలకు అమెరికా, చైనా, రష్యా, సౌదీ అరేబియా హాజరు కాలేదు. ప్రపంచ రాజకీయాలు బహుళ ధ్రువంగా మారాలంటే గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహించే దిశగా భారత్ పావులు కదపాల్సి ఉన్నది. విషాదకరమైన విషయం ఏమంటే స్టార్టప్‌లను ఎంతగా ప్రోత్సహించినప్పటికీ , వాటిలో చాలా భాగం నిధుల లోటుతో మూతపడుతున్నాయి. ప్రభుత్వ మద్దతు లేకపోతే తమ కాళ్లపై తాము నిలబడగల సంస్థలు తక్కువే. ఐఐటీ, ఐఐఎంలలో చదువుకున్న వారిలో అత్యధికులు మెరుగైన అవకాశాల కోసం విదేశాలవైపు చూస్తున్నారు. అక్కడైతే తమ శ్రమకు తగ్గ ఫలితం దొరుకుతుందని భావిస్తున్నారు. మన మేధస్సు వలస వెళ్లకుండా ఇక్కడే తలెత్తుకుని జీవించగలిగిన పరిస్థితి ఏర్పడ్డప్పుడే వందేమాతరం గీతానికి సార్థకత లభిస్తుంది. ఇక ఆర్థిక రంగంలో ఆత్మనిర్భర్ మాటకు వస్తే అనేక ప్రశ్నలు తలెత్తక తప్పదు. 'వందేమాతరం స్వదేశీ ఆత్మ ఆలపించే సంగీతం' అని టాగోర్ అన్నారు. 'స్వదేశీ అంటే తలుపులు మూయడం కాదు, వెన్నెముకను పటిష్ఠం చేయడం' అని నెహ్రూ రాజ్యాంగ సభలో చెప్పారు. భారత్ ఒక అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే రైతులు, శ్రామికులు, హస్తకళాకారులు, వ్యాపారులు అందరినీ వందేమాతరం స్ఫూర్తితో చైతన్యపరిచే దిశగా నేతలు కృషి చేయవలసిన అవసరం ఉన్నది. అయితే దేశం విదేశీ సరుకులకు ఒక మార్కెట్‌గా మారిపోతోంది.

# సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న టిడిపి కార్పొరేటర్ల చిల్లింగ్ ఫోటోలు

**- నెల్లూరు టు గోవా - కార్పొరేటర్లు గోవాలో చిల్ - చేతినిండా క్యాష్....క్యాంపులో కుష్**
**- రాజుల కోటల్లో రాజాల్లా రాజాలు...సముద్రంపై పడవల్లో మహారాణుల్లా మహిళామణులు**





(రాజధాని వార్తలు): అనిల్ భయ్యా ఇదంతా నీ చలవే, లేకపోతే మేము పెన్నా తీరంలో పట్టించుకునే వారు లేక, పచా ర్లుతో సరిపెట్టి మా చేత చేతులు ఎత్తించుకుని మేయర్ సీటు కొట్టేసే వాళ్ళు, నీ మేలు మరిచిపోము అధికారంలో వున్నా లేకున్నా రాజు రాజే అనిపించావు. ప్రజా ధనం కానీ ప్రజా ధనం కోట్ల రూపాయలు అనవసర ఖర్చు. ఏ పార్టీకి సంబంధం లేకున్నా అధికార పార్టీతో ఎంత సద్దుకు పోయినా గిరిజన మహిళను మేయర్‌గా దించేశారు. ఇంచార్జీగా మరో మేయర్‌ను పెట్టుకున్నారు, ఎన్నికలు ఎప్పుడు పెడతారో ఇప్పటివరకు స్పష్టం లేదు, మేయర్ స్రవంతి రాజీనామా చేసిన 24 గంటల లోపలే ఆమోదం తెలిపిన ప్రభుత్వ పెద్దలు, అదే 24 గంటల్లో నగర మేయర్ ఎన్నికలకు సంబంధించిన డేట్‌ని అనౌన్స్ చేయొచ్చు కదా, మరి ఇన్చార్జి మేయర్‌ను పెట్టడం ఈ కాలయాపన చేయడం, గోవా చిల్లింగ్‌లు, క్యాష్ బ్యాగ్‌లు, కేసులు, బెదిరింపులు ఎందుకు, ఎవరి కోసం ఇదంతా అంటూ నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు....చూడాలి ఇంకా ఎన్ని చూడాలో..

# కానిస్టేబుళ్ళ శిక్షణకు అన్ని మౌలిక వసతులు కల్పించాం : విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి., గోపీనాథ్ జట్టి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం జిల్లా సారిపల్లిలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం మరియు విజయనగరం 5వ బెటాలియన్లో బిటిసిలను విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి., గోపీనాథ్ జట్టి సందర్శించి, పోలీసు కానిస్టేబుళ్ళ శిక్షణకు కావాల్సిన ఏర్పాట్లు, మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – సారిపల్లిలో గల డి.పి.టి.సి. మరియు విజయనగరం 5వ బెటాలియన్లో బిటిసిలలో ట్రైనీ కానిస్టేబుళ్ళకు క్రమశిక్షణతో కూడిన శిక్షణను అందించేందుకు కావాల్సిన మౌళిక వసతులు అన్ని సిద్ధం చేశామన్నారు. శిక్షణా కేంద్రాలకు పోలీసు శిక్షణ నిమిత్తం త్వరలో శిక్షణ కానిస్టేబుళ్ళ రానున్నారన్నారు. శిక్షణకు వచ్చే కానిస్టేబుళ్ళకు క్రమశిక్షణతో కూడిన ఉత్తమ శిక్షణను అందించేందుకు అన్ని చర్యలను చేపట్టామన్నారు. శిక్షణార్థులు శిక్షణ కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తీ చేశామన్నారు. శిక్షణ కేంద్రంలోని తరగతి గదులను, కార్యాలయం, వంట గది, డైనింగు హాలు, స్టోరు రూం, వాష్ రూంలను, స్నానపు గదులను, మినరల్ వాటర్ ప్లాంట్, పరేడ్ గ్రౌండు, కంప్యూటరు ల్యాబ్, ఫైరింగు రేంజ్ లను విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి. స్వయంగా పరిశీలించారు. శిక్షణ కేంద్రంలో మంచాలు, పరుపులు, క్రీడా సామగ్రి, టేబుల్స్, కంప్యూటర్లు, ఫ్యానులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వంటశాలను, డైనింగు హాలును పరిశీలించి, వంట గది, డైనింగు హాలు పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, శిక్షణ ఇచ్చేందుకు నియమించబడిన పోలీసు అధికారులు, సిబ్బందికి సూచనలు చేసారు. శిక్షణ కానిస్టేబుళ్ళను సుశిక్షులను చేసేందుకు క్రమశిక్షణతో కూడిన ఉత్తమ శిక్షణను అందించాలన్నారు. ఆయన వెంట అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, 5వ బెటాలియన్ అడిషనల్ కామాండంట్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిపిటిసి డిఎస్పీ ఎం. వీరకుమార్, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు తదితరులు ఉన్నారు

# మండల సమాఖ్యలు ఆదర్శవంతంగా నిలవాలి : ఏపీడి సావిత్రి




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో 17 మండల సమాఖ్యలు ఆదర్శవంతంగా తయారు కావాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని వెలుగు అదనపు సంచాలకులు కే.సావిత్రి అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో "విజన్ బిల్డింగ్" పై రెండో విడత జిల్లాస్థాయి కార్యక్రమం ఏపీఎం నారాయణరావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సావిత్రి మాట్లాడుతూ ఈ ప్రణాళికలను సెర్ప్, జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే 5 సంవత్సరాలలో సంస్థలను బలోపేతం చేయడానికి అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి సంఘం సభ్యులు తయారు చేసిన వ్యక్తిగత కల, కుటుంబం కల, గ్రామం కల తదితర విషయాలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎ.చిరంజీవి మాట్లాడుతూ, ఈ శిక్షణలో గ్రామ స్థితిగతులు, గ్రామానికి సంబంధించిన వనరులు, మౌళిక సదుపాయాలు గుర్తింపు, గ్రామ స్థాయి ప్రణాళికలు, వనరుల వినియోగం వంటి విషయాలపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం చిరంజీవి, నియోజకవర్గ వెలుగు శాఖ ప్రత్యేక అధికారి జె.లక్ష్మినాయుడు, ఐబి ఏపీఎం విశ్వేశ్వరరావు, శిక్షకులు శేషగిరిరావు, అరుణ పాల్గొన్నారు.

# కాకినాడ నగర పాలక సంస్థలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా బాధ్యతల స్వీకరణ



**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ నగర పాలక సంస్థలో జరుగు తున్న కార్యకలాపాలను సమగ్రంగా అవగాహన చేసుకునే భాగంగా శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ మనిషా మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. శిక్షణ కాలంలో భాగంగా వారం రోజుల పాటు నగరపాలక సంస్థలో కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ, రోజువారీ పరిపాలనా కార్యకలాపాలను అధ్యయనం చేయనున్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, ఎస్ఇ పి వెంకట్రావు, కార్పొరేషన్ మేనేజర్ సీతారాం తదితర అధికారులు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు ఆమెకు స్వాగతం పలుకుతూ పరిచయం చేసుకున్నారు.

# సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం పైన అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు





**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ.ది.16.12.2025 వ తేదీన "కాకినాడ టౌన్ హాల్ సెంటర్ " నందు వాహన దారులకు మరియు పాదాచారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన కాకినాడ ట్రాఫిక్ పోలీసులు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్/ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ అండ్ నెగ్లిజెన్స్‌గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని, సెల్ ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా అందరు పాటించాలని, మోటార్ వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలలో భాగముగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్ డిజిటల్ అరెస్టులు 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించినారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్–1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్, టిఎస్ఐ పి.కిషోర్ కుమార్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యత : పల్లి నల్లనయ్య



**విజయనగరం, (రాజధాని వార్తలు):** నగరంలోని ఉద్యానవనాల పరిరక్షణకై ప్రక్షాళన చేసిన రక్షణ సిబ్బందితో విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సమావేశమయ్యారు. గతంలో ఉన్న సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో కొత్త వారిని నియమించారు. ఈరోజు నుండి కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యాలయ ఆవరణలో 23 మంది సిబ్బంది కమిషనర్ ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ఉద్యానవనాల్లో పరిరక్షణ చర్యలు కొరవడడాన్ని తాము చేపట్టిన క్షేత్రస్థాయి పర్యటనలలో గమనించామన్నారు. నడకదారులు అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. పార్కులో ఏర్పాటు చేసిన పరికరాలు మరమ్మత్తులకు గురవుతున్నట్లు గుర్తించామన్నారు. అలాగే పరిసరాలు కూడా అపరిశుభ్రంగా ఉన్నట్లు పలు ఫిర్యాదులు అందాయన్నారు. దీంతో పార్కుల పరిరక్షణకై పాతవారి స్థానంలో కొత్తవారిని పాలకవర్గం ఆమోదంతో టెండర్ ప్రక్రియ ద్వారా నియమించామన్నారు. వారికి కేటాయించిన పార్కులలో విధులు నిర్వహించి రక్షణ చర్యలు చేపడతారన్నారు. పార్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్న విషయాన్ని గమనించాలన్నారు.

# జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు లక్ష్మీ మాధవ్ ఎంపిక శుభాకాంక్షలు తెలిపిన కొమ్మన తాతారావు

**తాళ్ళరేవు, (రాజధాని వార్తలు):** జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ వెలుగుబంట్ల లక్ష్మీ మాధవ్ శివకుమార్ ఎంపికయ్యారు ఈనెల 13, 14 తేదీలలో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆయన మూడు పథకాలు సాధించారు. 2026 ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు మధ్యప్రదేశ్ జబల్ పూర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో అథ్లెటిక్స్ విభాగం నుంచి డిస్కస్ త్రోలో పోటీల్లో పాల్గొనున్నట్లు లక్ష్మీ మాధవ్ తెలిపారు. పోటీలకు ఎంపికైన మాధవన్‌కి పుర ప్రముఖులు స్నేహితులు గ్రామీణ వైద్యులు ఎన్ సత్తిరాజు చిక్కాల రామచంద్రరావు ఎన్ ఎస్ ప్రకాష్ డిఎల్ రాజు జనవిజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా అధ్యక్షులు అలయన్స్ కొమ్మన తాతారావు తదితర గ్రామీణ వైద్యులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# స్టార్ హీరో సినిమాని నిరాకరించిన ప్రేక్షకులు.. ఇండస్ట్రీకి పెద్ద దెబ్బ..!




ఒకప్పుడు కన్నడ ఇండస్ట్రీ అంటే చిన్న సినిమాలకు మాత్రమే పరిమితం అనుకునేవాళ్ళు. కానీ కేజీఎఫ్, కాంతార లాంటి సినిమాలు...ఆ అపోహలను పూర్తిగా మార్చేశాయి. కానీ ఈ సంవత్సరం మాత్రం మళ్ళీ కన్నడ ఇండస్ట్రీకి సమస్యలు తప్పేలా లేవు. ఇటీవల కన్నడ సినీ పరిశ్రమలో భారీ అంచనాలతో విడుదలైన ది డెవిల్.. సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఈ ఏడాది వచ్చిన సినిమాల్లోనే పెద్ద ఫ్లాప్‌లలో ఒకటిగా నిలిచింది. మొదటి వారాంతంలోనే సినిమా కలెక్షన్లు చాలా తక్కువగా ఉండటంతో ట్రేడ్ వర్గాలు.. షాక్‌కి గురవుతున్నాయి. ఒక స్టార్ హీరో సినిమా అయి కూడా..ప్రపంచ వ్యాప్తంగా తొలి వీకెండ్ కలెక్షన్లు 30 కోట్లకు కూడా చేరకపోవడం వల్ల సినిమా పరిస్థితి.. అందరికీ స్పష్టంగా అర్థమైపోయింది. అయితే ఈ సినిమా హీరో దర్శన్.. ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంలో.. పెద్ద సమస్యలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ పరిస్థితులు కూడా.. సినిమాపై తీవ్ర ప్రభావం చూపాయి. తన అభిమానిని కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసులో దర్శన్ నిందితుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన న్యాయ నిర్బంధంలో ఉన్నారు. ఈ వివాదం సినిమా కంటే.. ఎక్కువగా వార్తల్లో నిలవడంతో ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లడానికి ఆసక్తి చూపలేదు. చాలామంది ఈ కేసు వల్ల కూడా దర్శన్ సినిమా చూడకూడదు అని నిర్ణయించుకున్న వారు ఉన్నారు అని చెప్పడంలో సందేహం లేదు. ఇక ఈ సినిమా విషయానికి వస్తే.. ఈ కథ రాజకీయ నేపథ్యంతో సాగుతుంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి జైలుకు వెళ్లడంతో రాజకీయ సంక్షోభం ఏర్పడుతుంది. ముఖ్యమంత్రి కుమారుడు రాజకీయాలపై ఆసక్తి లేకపోయినా..పరిస్థితుల వల్ల తిరిగి వచ్చి ఎన్నికల ప్రచారాన్ని నడపాల్సి వస్తుంది. ఈ సమయంలో పార్టీ నాయకులు ఒక చిన్న పట్టణానికి చెందిన ముఖ్యమంత్రి లుక్ అలైక్‌ను తీసుకు వచ్చి తాత్కాలికంగా ఆ స్థానంలో ఉంచుతారు. ఆ వ్యక్తి ప్రజలతో కలిసిపోయి వారి సమస్యలను అర్థం చేసుకుంటాడు. కానీ రాజకీయాల్లో ఉన్న మోసాలు, కుట్రలు, ఒత్తిళ్లు అతడిని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఆ తరువాత ఏమైంది అనేది సినిమా కథ. ఈ సినిమాలో దర్శన్‌తో పాటు మహేష్ మంజ్రేకర్, అచ్యుత్ కుమార్, రచనా రాయ్, శర్మిళా మంద్రే ముఖ్య పాత్రల్లో నటించారు. ఇక ఈ సినిమా పరాజయం ఈ ఏడాది ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న కన్నడ సినీ పరిశ్రమకు మరో దెబ్బగా మారింది. ఈ సంవత్సరం పరిశ్రమకు పెద్దగా విజయాలు లేవు. కాంతార : చాప్టర్ 2, సూ ఫ్రమ్ సో.. సినిమాలు తప్ప మిగతావన్నీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయి. ఈ క్రమంలో.. ఇప్పుడు ఈ స్టార్ హీరో సినిమా కూడా డిజాస్టర్ అవ్వడంతో.. ఈ సంవత్సరం కన్నడ ఇండస్ట్రీ .. పెద్దగా హిట్లు లేక సంక్షోభంలో పడింది.


# రష్మిక తర్వాత అదే విషయం వల్ల విసుగుచెందిన మరో హీరోయిన్..!



ఇటీవలి కాలంలో టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. మన రోజు వారి జీవితంలో భాగం అయిపోతూ వస్తోంది. కానీ అదే టెక్నాలజీని కొందరు తప్పుగా ఉపయోగిస్తూ..ఇతరులకు తీవ్రమైన మానసిక వేదన.. నష్టాలు.. కలిగిస్తున్నారు. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో ఉండే హీరోయిన్స్.. ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలోనే నకిలీ ఫోటోలు..డీప్ ఫేక్ వీడియోలు..అసత్య కథనాలు వైరల్ అవుతున్నాయి. ఇంతకుముందు హీరోయిన్ రష్మిక మందన్నకు సంబంధించిన డీప్ ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా పెద్ద సంచలనం సృష్టించింది. అప్పట్లో చాలామంది.. ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ కూడా చేశారు. అయినప్పటికీ.. ఆ ఘటన తర్వాత కూడా ఏఐ దుర్వినియోగం ఆగలేదు. ఆ తర్వాత కూడా ఎంతోమంది హీరోయిన్స్ ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఇదే సమస్య శ్రీలీలకూ ఎదురైంది. ఇక ఇదే విషయంపై ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషనల్ అయ్యింది ఈ హీరోయిన్. సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేస్తూ..ఏఐతో తయారయ్యే నకిలీ కంటెంట్‌కు మద్దతివ్వొద్దని చెప్పింది. టెక్నాలజీ మన జీవితాన్ని సులభం చేయడానికి ఉండాలి కానీ ఇబ్బంది పెట్టడానికి కాదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది. "నేను చేతులు జోడించి ప్రతి సోషల్ మీడియా యూజర్‌ను ఒకటే కోరుతున్నాను. దయచేసి ఏఐతో తయారయ్యే అర్థంలేని కంటెంట్‌కు మద్దతివ్వకండి. టెక్నాలజీని ఉపయోగించండి.. అంతేగాని దుర్వినియోగం చేయకండి. రెండింటి మధ్య చాలా తేడా ఉంది. టెక్నాలజీ జీవితం సులభం చేయడానికి ఉండాలి, కష్టం చేయడానికి కాదు" అని స్పష్టంగా చెప్పింది. అంతేకాదు, సినిమా రంగంలో పనిచేసే ప్రతి అమ్మాయి గురించి కూడా ఆమె మాట్లాడింది. "సినిమా రంగంలో ఉన్న ప్రతి అమ్మాయి ఎవరికో ఒకరి కూతురు, మనవరాలు, సోదరి, స్నేహితురాలు లేదా సహోద్యోగి అయి ఉంటుంది. మేము అందరం కూడా సురక్షిత వాతావరణంలో పని చేస్తున్నామనే నమ్మకంతో ఈ ఇండస్ట్రీలో ఉండాలనుకుంటున్నాం.

సినిమాలతో బిజీగా ఉండడం వల్ల ఆన్‌లైన్‌లో జరుగుతున్న చాలా విషయాలు నాకు తెలియలేదు. వాటిని నా దృష్టికి తీసుకొచ్చిన వారందరికీ ధన్యవాదాలు. సాధారణంగా నేను చిన్న విషయాలను పట్టించుకోను. కానీ ఇది మాత్రం చాలా బాధాకరంగా ఉంది. నా తోటి నటీమణులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు" అని తెలిపింది. "గౌరవంతో, ప్రేక్షకులపై నమ్మకంతో మీ అందరిని మా వెంట నిలవమని కోరుతున్నాను. ఇకపై ఈ విషయాన్ని అధికారులే చూసుకుంటారు" అని శ్రీలీల తన పోస్ట్‌ను ముగించింది. ఈ క్రమంలో మరోసారి.. సోషల్ మీడియాలో ఏఐ ఫోటోలు షేర్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని సినీ అభిమానులు కొందరు కామెంట్లు పెడుతున్నారు.

# ఎన్టీఆర్ మళ్లీ అంత రిస్క్ చేస్తాడా?



జక్కన్న తెరకెక్కించిన పాన్ ఇండియా వండర్ ఆర్ఆర్ఆర్. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌తో కలిసి మెన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారడమే కాకుండా ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన ఆస్కార్ కలని నిజం చేసి కోట్లాది భారతీయుల ప్రశంసల్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాతో ఎన్టీఆర్ వరల్డ్ వైడ్‌గా క్రేజ్‌ని సొంతం చేసుకోవడం, హాలీవుడ్ డైరెక్టర్స్ దృష్టిని ఆకర్షించడం తెలిసిందే. ఆ క్రేజ్‌తో బాలీవుడ్ మేకర్స్ ఎన్టీఆర్ వెంటపడ్డారు. అలా ఎన్టీఆర్‌తో వార్ 2 చేయించారు. బాలీవుడ్ క్రేజీ ఫిల్మ్ కంపనీ యష్ రాజ్ ఫిల్మ్స్ ఈ భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్‌ని నిర్మించింది. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిన ఈ మూవీతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వడం తెలిసిందే. హృతిక్ రోషన్ హీరోగా నటించగా అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఏ భాషలోనూ ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేక ఎన్టీఆర్ అభిమానులకు షాక్ ఇచ్చింది. ముందు నుంచి ఎన్టీఆర్‌ది పవర్ ఫుల్ రోల్ అంటూ పరిచయం చేసిన మేకర్స్ చివరికి నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ ఇవ్వడంతో ఒక్కసారిగా అభిమానులు షాక్‌కు గురై వార్ 2పై తీవ్ర అసంతృప్తిని వెల్లగక్కారు. దీంతో భారీ అంచనాల మధ్య విడుదలైన వార్ 2 డిజాస్టర్ అనిపించుకుంది. రూ.300 పైచిలుకు బడ్జెట్‌తో నిర్మిస్తే అంతకు మించి బాక్సాఫీస్ వద్ద కలెక్షన్‌లు రాబట్టలేక చతికిల పడిపోయి మేకర్స్‌కి భారీ నష్టాలని మిగిల్చింది. దీంతో వార్ 2 అంగీకరించి ఎన్టీఆర్ తప్పు చేశాడని ఫ్యాన్స్‌తో పాటు తెలుగు ప్రేక్షకులు ఫీలయ్యారు. ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ పేరుతో రిస్క్ చేశాడని, మళ్లీ అలాంటి తప్పు చేయొద్దని కామెంట్‌లు చేశారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ మళ్లీ అదే రిస్క్ చేయబోతున్నాడా? ...బాలీవుడ్ సినిమా పేరుతో మళ్లీ కెరీర్‌ని రిస్క్‌లో పెట్టబోతున్నాడా? అంటే అవుననే వార్తలు జోరందుకున్నాయి. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఓ భారీ పాన్ ఇండియా మూవీని చేస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ మరోసారి బాలీవుడ్ మూవీలో నటించబోతున్నాడని జోరుగా వార్తలు షికారు చేస్తున్నాయి. యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా తరవ్లో షారుక్ ఖాన్‌తో పఠాన్ 2ని తెరపైకి తీసుకు రాబోతున్నారు. ఇందులోని ఓ పవర్‌ఫుల్ రోల్‌ని యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు మేకర్స్ ఆఫర్ చేశారని ప్రచారం మొదలైంది. దీంతో ఎన్టీఆర్ అభిమానుల్లో టెన్షన్ స్టార్ట్ అయింది. మళ్లీ వార్ 2 తరహాలో ఎన్టీఆర్ రిస్క్ చేస్తున్నాడా? అని అంతా కంగారు పడుతున్నారట. ఈ వార్తలో నిజమెంతన్నది తెలియాలంటే యష్ రాజ్ ఫిల్మ్స్ అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ఫ్యాన్స్ కూడా దీని కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఎన్టీఆర్ మళ్లీ రిస్క్ చేస్తాడా?. వెయిట్ అండ్ సీ.

# రాజాసాబ్ బాక్సాఫీస్ టార్గెట్ ఎంత?



'బాహుబలి'తో యావత్ సినీ ప్రపంచం తెలుగు సినిమా ఇండస్ట్రీ వైపు ఆశ్చర్యంగా చూసేలా చేసి పాన్ ఇండియా స్టార్ అనిపించుకున్న హీరో ప్రభాస్. అప్పటినుంచి పాన్ ఇండియా క్రేజ్‌ని, మార్కెట్‌ని సొంతం చేసుకున్న ప్రభాస్ అదే స్థాయి ప్రాజెక్ట్‌లని లైన్‌లో పెడుతూ స్పీడు పెంచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో నాలుగు క్రేజీ పాన్ ఇండియా మూవీస్ ఉన్నాయి. ప్రతీ ప్రాజెక్ట్ రికార్డు స్థాయిలో బిజినెస్ చేస్తున్నాయి. 'రాజాసాబ్' బిజినెస్ కూడా ఇదే పంథాలో జరిగినట్టుగా తెలుస్తోంది. ప్రభాస్ నటించిన తొలి హారర్ కామెడీ మూవీ ఇది. మారుతి డైరెక్షన్‌లో పీపుల్ మీడియా, ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై టి.జి.విశ్వ ప్రసాద్, ఇషాన్ సక్సేనా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. జనవరి 9న సంక్రాంతి సందర్భంగా పాన్ ఇండియా వైడ్‌గా ఐదు భాషల్లో భారీగా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా 20 రోజులు మాత్రమే ఉంది. స్టార్టింగ్ నుంచి ఈ ప్రాజెక్ట్‌పై భిన్న స్వరాలు వినిపిస్తున్నా బిజినెస్ మాత్రం ప్రభాస్ రేంజ్‌లోనే జరిగిందని తెలిసింది. ముందు అభిమానుల్లో, సినీ లవర్స్‌లో ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి తగ్గినా ట్రైలర్ రిలీజ్ తరువాత ఆసక్తి క్రమంగా పెరుగుతూ వస్తోంది. ట్రైలర్‌లో ప్రభాస్‌ని వింటేజ్ లుక్‌లో చూపించిన తీరు, తన డైలాగ్ డెలివరీ, క్యారెక్టర్‌ని డిజైన్ చేసిన తీరు ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేసింది. దీంతో ఈ మూవీ బిజినెస్ కూడా భారీ స్థాయిలో అంటే ప్రభాస్ రేంజ్‌లో జరిగినట్టుగా ఇన్ సైడ్ టాక్. తెలుగు రాష్ట్రాల్లో 'ది రాజా సాబ్' థియేట్రికల్ బిజినెస్ రూ.160 కోట్ల మేరకు జరిగినట్టుగా తెలిసింది. ఇక ఓవర్సీస్, హిందీ వెర్షన్ మార్కెట్ కలిపి రూ.350 కోట్లు బిజినెస్ చేసే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నాన్ థియేట్రికల్ రైట్స్‌తో కలిపి మొత్తం బిజినెస్ రూ.600 కోట్లు క్రాస్ చేసే అవకాశం ఉందని కూడా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. వింటేజ్ ప్రభాస్ లుక్, అండ్ డైలాగ్స్ డెలివరీ, సంక్రాంతి సీజన్, కామెడీ ఎలిమెంట్స్, తొలిసారి ప్రభాస్ నటించిన కామెడీ హారర్ కావడం ఈ సినిమాకు ప్రధాన ప్లస్ లుగా మారనున్నాయి.

ఈ మూవీలో సంజయ్‌దత్, బోయన్ ఇరానీ, జరీనా వాహబ్‌లతో పాటు సముద్రఖని, యోగిబాబు, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. తొలి సారి ప్రభాస్ తన పంథాకు పూర్తి భిన్నంగా చేసిన కామెడీ హీరరర్ మూవీ కావడం, సినిమా మొత్తం ఫ్యామిలీ ఆడియన్స్‌ని, పిల్లలని ఎంటర్ టైన్ చేసే విధంగా రూపొందడంతో ఎక్కువగా ఫ్యామి లీస్ థియేటర్లకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అదే జరిగితే 'ది రాజాసాబ్' బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడం ఖాయం.

# డిజిటల్ యుగంలో కంటెంట్ రైటింగ్‌కు భారీ అవకాశాలు

**- వి ఎస్ యూలో 12 రోజుల 'క్రియేటివ్ రైటింగ్' సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం - జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు - ఏఐ యుగంలోనూ మానవ సృజనదే పైచేయి : డాక్టర్ పెరుగు రామకృష్ణ**












**నెల్లూరు, (రాజధాని వార్తలు):**విక్రమ సింహపురి యూనివర్సిటీ (విఎస్‌యు) ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధే లక్ష్యంగా రూపొందించిన 12 రోజుల "Creative Writing and Professional Content Development" ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సు సోమవారం ఘనంగా ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో కంటెంట్ రైటింగ్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ముఖ్య అతిథుల ప్రసంగాల సారాంశం:

వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు: విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కోర్సుల ద్వారా తమలోని సృజనాత్మకతకు పదును పెట్టుకోవాలని సూచించారు. ఈ 12 రోజుల శిక్షణ విద్యార్థుల కెరీర్‌ను బలంగా మలచేందుకు, వృత్తిపరమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత: విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, అకాడమిక్ రైటింగ్, మీడియా కంటెంట్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లకు అవసరమైన రచనా శైలులను నేర్చుకోవడానికి ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు ఇది చక్కని వేదిక అని అభిప్రాయపడ్డారు.

'ఏఐ'పై ఆసక్తికర వ్యాఖ్యలు:

ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసం చేసిన అంతర్జాతీయ కవి, సార్క్ సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ పెరుగు రామకృష్ణ సృజనాత్మకత ప్రాధాన్యతను వివరిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"జ్ఞానం కన్నా సృజనాత్మకత గొప్పదని సోక్రటీస్ ఏనాడో చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ) చూసి భయపడాల్సిన పనిలేదు, దానితో కలిసి పనిచేయడమే మన భవిష్యత్తు. అమ్మ ప్రేమ, కన్నీళ్లు, ఏకాంతం వంటి మానవ భావోద్వేగాలను యంత్రం ఎప్పటికీ పూర్తిగా ఆవిష్కరించలేదు. అందుకే మానవ సృజన ఎప్పుడూ గొప్పదే."

కోర్సు విశేషాలు:

ఇంగ్లీష్ విభాగాధ్యక్షులు తెలిపిన వివరాల ప్రకారం, రాబోయే 12 రోజుల్లో నిపుణులైన అధ్యాపకులచే ఈ క్రింది అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు.

క్రియేటివ్ రైటింగ్ : కంటెంట్ డెవలప్‌మెంట్, ఎడిటింగ్ మరియు బ్లాగ్ రైటింగ్, ప్రొఫెషనల్ రైటింగ్ టూల్స్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.విజయ, కార్యక్రమం కోఆర్డినేటర్‌గా, ఇంగ్లీష్ విభాగం అధిపతి Dr.Syam Sundar Bhagavan Bodavula, Co-Coordinator గా డాక్టర్ ఆర్ ప్రభాకర్, డాక్టర్ జె.విజేత, డాక్టర్ పి.చెంచురెడ్డి, Mrs.V.Bhagya Jyotsna, Mr.T.Paul Armstrong, అధ్యాపకులు పరిశో ధకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొ న్నారు.

## అమెరికా భారీ సుంకాలు భారత పారిశ్రామిక రంగం, ఎగుమతులపై ఎలాంటి ప్రభావం చూపుతోంది?



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశం పారిశ్రామిక రంగం, ఎగుమతిదారులు, రైతులు, సముద్రపు ఉత్పత్తుల ఎగుమతిదారులపై అమెరికా సుంకాల వల్ల ఎలాంటి నష్టాలు ఎదుర్కొంటున్నారో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వివరాలు కోరారు. గత రెండు సంవత్సరాలలో యుఎస్ సుంకాలు/భారీ సుంకాల ప్రభావంపై ప్రభుత్వం అధ్యయనం చేసిందా అని ఆరా తీశారు. సుంకాల నుంచి రక్షణకు మద్దతుగా సహాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, సుంకాల వల్ల ప్రభావితమైన వ్యాపారాల నష్టాలను భర్తీ చేయడానికి, ఇతర మార్కెట్లను అభివృద్ధి చేయడానికి తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం దేశ ఎగుమతులను పర్యవేక్షిస్తూనే ఉంది మరియు వాటిని ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. గత ఆర్థిక సంవత్సరాలు 2023-24 మరియు 2024-25తో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి నవంబర్ వరకు భారతదేశ ఎగుమతుల పనితీరు వివరాలు పేర్కొన్నారు. ఏప్రిల్-నవంబర్ 2023లో 278.80 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరగగా, ఏప్రిల్- నవంబర్ 2024లో 284.60, అదే కాలానికి 2025లో 292.07 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయన్నారు. అందులో 2023లో 5.22 బిలియన్ డాలర్లు, 2024లో 4.95, 2025లో 5.75 బిలియన్ డాలర్ల సముద్ర ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయన్నారు. ఇక 2023- 24 లో 19759.86 మిలియన్ డాలర్లు, 2024- 25లో 20782.81 మిలియన్ డాలర్ల విలువ గల వస్తువులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రపంచానికి ఎగుమతి అయ్యాయన్నారు. అమెరికా సుంకాల చర్యల ప్రభావాన్ని అంచనా వేయడానికి, ప్రభుత్వం యొక్క ఉపశమన చర్యల గురించి అవగాహన పెంచడానికి ప్రభుత్వం అన్ని వాటాదారులతో సంప్రదింపులు చేస్తోందన్నారు. పరస్పర ప్రయోజనకరమైన భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం అమెరికా ప్రభుత్వంతో బలమైన సంబంధం, ఆర్‌బిఐ వాణిజ్య చర్యల ద్వారా తక్షణ ఉపశమనం, ఎగుమతిదారులకు క్రెడిట్ గ్యారెంటీ పథకం, జిఎస్‌టి 2.0 సంస్కరణల ద్వారా దేశీయ డిమాండ్‌ను పెంచడం, మన ఎగుమతిదారులకు మద్దతు, సహాయం అందించే కొత్త ఎగుమతి ప్రమోషన్ మిషన్ వంటి ప్రమోషన్ చర్యలు, కొత్త దేశాలతో ఎఫ్‌టిఎలను అనుసరించడం వంటి సమగ్ర బహుముఖ వ్యూహాల ద్వారా భారత ఎగుమతులపై అమెరికా సుంకాల చర్యల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తూనే ఉందని వెల్లడించారు.

## ఈనెల 19న ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతినెలా మూడో శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డేను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## నెల్లూరు జిల్లాలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయండి

**- భారత రైల్వే బోర్డు చైర్మన్ సంతోష్ కుమార్‌కి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతి - బిట్రగుంట అభివృద్ధి, ఆర్ఓబి, ఆర్‌యుబిల పూర్తి, వివిధ ప్రాంతాల్లో ప్రధాన ట్రైన్లకు హాల్టింగ్ ఏర్పాటుపై చర్చ - నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ పూర్తి చేయాల్సిన ఆవశ్యకతపై వివరణ - సానుకూలంగా స్పందించిన చైర్మన్ - రైల్వేలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తామని వెల్లడి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా పరిధిలో రైల్వే ప్రాజెక్టుల పూర్తి చేయడమే లక్ష్యంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి పని చేస్తున్నారు. ఈ మేరకు భారత రైల్వే బోర్డు చైర్మన్ సంతోష్ కుమార్‌ను మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి జిల్లాలో రైల్వే పరిధిలో పెండింగ్లో ఉన్న అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడంలో భాగంగా, కావలి యార్డ్, వేదాయపాళెం, అల్లూరు రోడ్డు, వెంకటాచలం, గూడూరు, పడుగుపాడు, తెట్టు-ఉలవపాడు, వెంకటేశ్వరపాలెం మొదలైన వాటిలో 11 లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబి, లేదా ఆర్‌యూబిలను ఏర్పాటు చేయాల్సి ఉండగా.. కావలి యార్డు, తెట్టు-ఉలవపాడులో మాత్రమే పనులు సాగుతుండగా, మరికొన్ని నిర్మాణ దశకు చేరుకోలేదని వివరించారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. నడికుడి-శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైను పనులపై కూడా ఎంపీ వేమిరెడ్డి.. సంతోష్ కుమార్ దృష్టికి తెచ్చారు. 235 కిలోమీటర్ల పొడవున బ్యాలెన్స్ లైన్ వేయాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చెన్నై-కోల్‌కత్తా రైల్వే లైన్‌కి ప్రత్యామ్నాయంగా ఈ రైల్వేలైన్ ఉపయోగపడుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో దాదాపు 700 ఎకరాల్లో ఉన్న బిట్రగుంట రైల్వే అభివృద్ధిపై దృష్టి సారించాల్సి ఉందని ఎంపీ.. ఆయనకు వివరించారు. అన్ని వసతులు ఉన్న బిట్రగుంట ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే రైల్వే పరంగా ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సంబంధించి ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ యూనిట్‌ను బిట్రగుంటలో ఏర్పాటు చేయవచ్చని వివరించారు. అలాగే ప్రస్తుతం చెన్నై - సూళ్లూరు పేట మధ్య నడుస్తున్న ఇఎంయు రైల్ సేవలను నాయుడుపేట వరకు పొడిగించాలని వినతి చేశారు. ఇఎంయు సేవలను నాయుడుపేట వరకు పొడిగించడం వల్ల చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుండి 5 లక్షల మంది జనాభాకు ప్రయోజనం చేకూరుతుందని, చెన్నై, నాయుడుపేట సమీపంలోని పారిశ్రామిక ప్రాంతాలకు ప్రయాణించే శ్రామికులకు ఉపయోగమన్నారు. దాంతో పాటు చెన్నై- బిట్రగుంట మధ్య ఈఎంయు రైళ్ళను కావలి వరకు పొడిగించాలని, శబరి ఎక్స్ప్రెస్, పద్మావతి ఎక్స్ప్రెస్, బెంగళూరు, హౌరా ఎక్స్ప్రెస్, చెన్నై, హౌరా ఎక్స్ప్రెస్, సంఘమిత్ర సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ కు కావలిలో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. గంగా- కావేరి, కోరమండల్, తమిళనాడు ఎక్స్ప్రెస్‌లకు నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో హాల్టింగ్ కల్పించాలని తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతులను పరిశీలించిన రైల్వే బోర్డు చైర్మన్ వీటిపై పరిశీలించి పెండింగ్ ప్రాజెక్టులను, అభివృద్ధి అంశాలను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఏపీలో పిఎంఎఫ్‌బివై, ఆడబ్ల్యూబిసిఐఎస్ కింద 2,600 కోట్ల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయా?

**- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్న**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) మరియు పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (RWBCIS) అమలు స్థితిపై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్ సభలో పలు విషయాలపై ఆరా తీశారు. జూన్ 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో PMFBY మరియు RWBCIS కింద దాదాపు రూ. 2,600 కోట్ల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నది నిజమేనా అని వివరాలు కోరారు. నెల్లూరు జిల్లా నుండి రూ. 101 కోట్ల పెండింగ్ క్లెయిమ్‌లతో 35,000 మంది రైతుల దరఖాస్తులు 2022-23 రబీ పంట కాలం నుండి పెండింగ్‌లో ఉన్నాయనేది వాస్తవమేనా అని ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదట ప్రధాన మంత్రి ఫసల్ యోజన (PMFBY)ను 2016 ఖరీఫ్ సీజన్ నుండి 2019 ఖరీఫ్ సీజన్ వరకు అమలు చేసిందనీ, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం PMFBY అమలును నిలిపివేసి, సొంత నిధులతో కూడిన ఉచిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ 2022 సీజన్ నుండి ఇ-క్రాప్ ఆధారంగా PMFBYలో తిరిగి చేరిందని వివరించారు. 2022-23 రబీ నుండి 2024-25 రబీ కాలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రీమియం సబ్సిడీ వాటా రాకపోవడంతో నెల్లూరు జిల్లా రైతులతో సహా క్లెయిమ్‌లలో కొంత భాగం చెల్లించాల్సి ఉందని, అయితే, కేంద్ర ప్రభుత్వనికి సంబంధించిన ప్రీమియం సబ్సిడీ వాటా విడుదల చేయబడిందన్నారు. క్లెయిమ్‌లు గత సీజన్లలో రాష్ట్ర అర్హత కలిగిన రైతులకు కూడా విడుదల చేశామని వివరించారు.

# చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలి

**- విజయమే లక్ష్యంగా ఆడండి.. గెలవండి - క్రీడలలో గెలుపు ఓటములు సహజమే - ఓటమి గెలుపుకు సోపానం కావాలి - కూటమి ప్రభుత్వంలో క్రీడలకు ప్రోత్సాహం**

**- క్లాస్‌కు ఒక టీచర్ విధానంతో మంత్రి లోకేష్ విద్యా రంగంలో విన్నూత్న మార్పు తెచ్చారు - బుచ్చిరెడ్డి పాళెంలో వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఎప్పుడూ నాలుగు గోడల మధ్య చదువులే కాకుండా విద్యార్థులను క్రీడల దిశగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెం పట్టణం డిఎల్‌ఎన్‌ఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వాలిబాల్ కోర్టులో బంతి ఎగురవేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల మధ్య పరస్పర సహకారం, కష్టపడే స్వభావం వుంటేనే వాలీబాల్ లాంటి క్రీడలో రాణించగలుగుతారన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని, గెలిచినా, ఓడినా, ప్రయత్నాన్ని మాత్రం ఎప్పటికీ ఆపకూడదన్నారు. నెల్లూరు జిల్లా మీద నమ్మకంతో 12 జిల్లాల నుంచి వాలీబాల్ పోటీలకు పిల్లలను పంపిన వారి తల్లితండ్రులను ఆమె అభినందించారు. బుచ్చిరెడ్డి పాళెంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలై కడపలో జరిగే నేషన ల్స్‌లో ఎంపిక కావాలని క్రీడాకారులకు ఆమె ఆశీర్వచనాలు అందచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సాహకాలు అందచేస్తుం దన్నారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో క్లాస్‌కు ఒక టీచర్ విధానం, పాఠశాలలో నాణ్యమైన భోజనం, నాణ్యమైన బ్యాగులు, స్టడీ కిట్ల గురించి వివరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పిటిఎం గురించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, తల్లితండ్రులు మరియు ఉపా ధ్యాయుల మధ్య సమన్వయం అవసరమన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తించి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ గురించి ఆమె తెలి పారు. నెలలో రెండు సార్లు ప్రజా ప్రతినిధులు విద్యాలయాలను సందర్శించి బోధన మరియు విద్యార్థుల స్థితిగతులను పర్యవేక్షిం చాలని కోరారు. క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎస్‌జీఎఫ్ అధికారులు, నిర్వాహకులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ఆమె అభినందనలు తెలిపారు. క్రీడా మైదానా




లలో సదుపాయాలు మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కమిషనర్ అన్వర్ భాష, సీఐ శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, టిడిపి పట్టణ గుత్తా శ్రీనివాసులు, మాజీ పట్టణ అధ్యక్షులు ఎంవి శేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# "కోటి సంతకాలు విజయవంతానికి ధన్యవాదాలు" : కాకాణి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మేరీగ మురళీధర్ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య వైసిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో చంద్రబాబు తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల కార్యక్రమాన్ని వైయస్సార్సీపీ శ్రేణులు ప్రజల సహకారంతో విజయవంతంగా చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి కోవిడ్‌లాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉన్నత లక్ష్యంతో, ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉండేందుకు కష్టపడ్డారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు లేని 17 జిల్లాలో 17 మెడికల్ కళాశాలలను జగన్మోహన్ రెడ్డి తీసుకొని రావడం జరిగింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే, జగన్మోహన్ రెడ్డి తీసుకుని వచ్చిన మెడికల్ కళాశాలలలో 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీ







కరణ చేయాలనే నిర్ణయం తీసుకున్నాడు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజాప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యతో పాటు, పేద కుటుంబాలకు వైద్యం దూరం కాకూడదని ఆలోచన చేసి, జగన్మోహన్ రెడ్డి నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని గవర్నర్‌కి వినతి పత్రం అందిస్తాం. చంద్రబాబు ప్రజా ప్రయోజనాల కంటే, తన స్వార్థ ప్రయోజనాలే ముఖ్యమని మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తున్నాడు. చంద్రబాబు తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయంపై ప్రజల నుండి నిరసన జ్వాలలు మిన్నంటుతున్నాయి. కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేసింది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, బెదిరించినా ప్రజల స్వచ్ఛందంగా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టాం. నెల్లూరు జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో, నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వహించిన ర్యాలీలలో కనివిని ఎరుగని రీతిలో భారీ స్థాయిలో ప్రజలు పాల్గొని, విజయవంతం చేశారు. నెల్లూరు నగరం జన సందోహంతో నిండిపోయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా, పోలీసుల అనేక రకాల అడ్డంకులు సూచిస్తున్నారు. పోలీసులు ప్రజల శాంతి భద్రతలను మరచి, కూటమి పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారు. కూటమి ప్రభుత్వపు పాలన పట్ల ప్రజలు విసిగి వేసారి పోయారు. నెల్లూరు జిల్లాలో జరిగిన ర్యాలీ జగన్మోహన్ రెడ్డిపై ప్రజలకు ఉన్న ప్రేమాభిమానాలు చెక్కు చెదరలేదని నిరూపించింది.

అధికారంలో ఉన్నా లేకున్నా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంపూర్ణమైన అండదండలు అందిస్తుంది. నెల్లూరు జిల్లాలోని నియోజకవర్గాల ఇన్చార్జిల ఆధ్వర్యంలో 7 లక్షల సంతకాల పత్రాల సేకరణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి స్థానిక ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, శాసనమం డలి సభ్యులు పార్లమెంటు సభ్యులు ప్రజల సహకారంతో సాధ్య మైంది. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు జిల్లాలో విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తుంది.

# వైస్సార్సీపీ నేత కుంచే రమణారావు సేవలు ప్రశంసనీయం

**- ఘనంగా గుడ్ సీడ్ ఫౌండర్ రమణారావు జన్మదిన వేడుకలు**









**ఉప్పలగుప్తం, (రాజధాని వార్తలు):** పేద ప్రజలకు అవసరమైన విద్య,వైద్యం ఇతర అవసరాల కోసం గుడ్ సీడ్ ఫౌండేషన్ స్థాపించి వారి సంక్షేమానికి పాటుపడుతున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. రమణారావు పుట్టినరోజు వేడుకలను సోమవారం రమణారావు స్వగ్రామమైన చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేట లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేక్ ను ఎం ఎల్ సి బొమ్మి ఇజ్రాయిల్ మాజీ ఎంపీ చింతా అనురాధ,ఫుడ్ కమిటీ మెంబర్ జక్కంపూడి కిరణ్,వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు,ప్రజా ప్రతినిధులు నాయకులు మధ్య రమణారావు సునీత దంపతులు కుటుంబ సభ్యులు కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని రమణారావు సునీత దంపతులు ప్రారంభించారు. సుమారు వెయ్యి మంది దైవ సేవకులకు వికలాంగులకు నూతన వస్త్రాలను రమణారావు సునీత దంపతులు అందజేశారు.

పుట్టినరోజు సందర్భంగా రమణారావు సునీత దంపతులను ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులను దుశ్శాలువాలు కప్పి గజమాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసి లు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# హత్య కేసులో ముద్దాయిలను మరోసారి రోడ్లపై నడిపించిన నెల్లూరు పోలీసులు

**- రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన సామాజిక ఉద్యమకారుడు పెంచలయ్య హత్య కేసులో మిగిలిన ముద్దాయి అరెస్ట్ - సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ముంతాజ్ అనే మహిళ ఇంటిలో 20.9 కేజీల గంజాయి పట్టివేత - ముంతాజ్‌తో పాటు ఆమె ఇద్దరు కుమారులు కోడలు ఇలా కుటుంబంలో ఐదు మంది గత పదేళ్లుగా గంజాయి వ్యాపారం, గంజాయిని చిన్న ప్యాకెట్లుగా మార్చి విక్రయాలు - గంజాయికి సంబంధించిన సమాచారం పోలీసులకు తెలియజేస్తే రివార్డులు - జిల్లా ఎస్పీ అజిత వాజెండ్ల ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాని నేరరహిత గంజాయి రహిత జిల్లాగా మారుస్తాం**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సౌజన్య ఆధ్వర్యంలో నెల్లూరు నగర, రూరల్ పోలీస్‌లు ఉమ్మడిగా సమన్వయంతో నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరాన్ని గంజాయి రహితంగా మార్చాలనే ఉద్దేశంతో గంజాయిపై ప్రత్యేక నిఘా ఉంచామని రాబడిన సమాచారం మేరకు సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కుటుంబం గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో షేక్ ముంతాజ్ అనే మహిళ ఇంటిలో తనిఖీలు చేయు 20 కేజీల 900 గ్రాముల గంజాయి పట్టుకున్నామని షేక్ ముంతాజ్ తో పాటు ఆమె ఇద్దరు కుమారులు షేక్ సిరాజ్, షేక్ జమీర్, ఆమె కోడలు సుభాషిని, చిన్న కొడుకు ఇలా కుటుంబంలోని 5 మంది గత 10 సంవత్సరాలుగా గంజాయి వ్యాపారంలో ఉన్నారని గుర్తించామని తదుపరి విచారణ నిమిత్తం వీరిని అదుపులోకి తీసుకుని తాసిల్దార్ సమక్షంలో ప్రవేశపెట్టి అరెస్టు చేశామని వీరు గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి నగరంలో అనేకమందికి అమ్ముతున్నారని ఇలాంటి రైడ్‌లు చేయడం ద్వారా నెల్లూరు నగరాన్ని, జిల్లాని గంజాయిరహితంగా మారుస్తామనీ గంజాయికి సంబంధించిన లేదా ఇతర నేరాలకు సంబంధించిన వివరాలను నగర ప్రజలు పోలీసులకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తగిన రివార్డులు కూడా ఇస్తామని రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేనీ శ్రీనివాస్‌రావు తెలియజేశారు. ఇదే సమయంలో నెల్లూరు నగరం ఆర్‌డిటి కాలనీలో జరిగిన పెంచలయ్య హత్య కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న అరవ కామాక్షి సోదరుడిని మరి కొంతమందిని ఆమంచర్ల వద్ద అరెస్టు చేశామని దీంతో ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న వారందరి అరెస్టు పూర్తయిందని వారిని నెల్లూరు నగరంలో ఊరేగింపుగా తీసుకు వచ్చామనీ ఇకమీదట నెల్లూరు నగరం నేర రహితంగా మార్చుటమని డిఎస్పి తెలియజేశారు.

## RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

## RAJADHANIVARTALU.COM
## 9440662699


# మెడికల్ కాలేజీలు నిర్మాణంపై వైసిపి చేస్తున్నది దుష్ప్రచారమే

## - జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి



**కొత్తపేట, (రాజధాని వార్తలు):** కోటి సంతకాలు కార్యక్రమానికి హడావుడి తప్ప ప్రజా స్పందన లేదు. పిపి పద్ధతిపై వైసీపీది అసత్య ప్రచారం. 50 శాతం మెడికల్ సీట్లు ప్రైవేటుకు కేటాయించింది జగన్ ప్రభుత్వమే..పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా పెరుగుతాయనేది వాస్తవం.. ప్రజలు అడిగే క్రింది ప్రశ్నలకు వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి. 1. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ జీ.ఓ.నెం: 107, 108,133 లను విడుదల చేసింది జగన్ ప్రభుత్వం కాదా? 2. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఖర్చు చేయని మాట వాస్తవం కాదా? 3. ఖర్చుచేసిన రూ. 1550 కోట్లు మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వ నిధులు మాత్రమే కాదా? 4. నాలుగేళ్ల జగన్ పాలనలో నిర్మాణాలు పూర్తి అయింది కేవలం 18 శాతం మాత్రమే కాదా? 5. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్లు గడిస్తే 1750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం ఉంది..అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా? 6. జగన్ ప్రభుత్వ విధానం కన్నా కూటమి ప్రభుత్వ పీపీపీ విధానం వల్ల మన రాష్ట్ర విద్యార్థులకు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయనేది నిజం...అలాగే ప్రైవేట్ కోటాలో కూడా మరో 110 సీట్లు పెరిగి మొత్తం 220 సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా వస్తాయనేది వాస్తవం...7. పీపీపీ పద్ధతిలో కూడా ఇప్పటిలాగే 50శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ కోటాలోనే భర్తీ చేస్తారు.. ప్రభుత్వ ఫీజు మాత్రమే ఉంటుందనేది వాస్తవం.. 8. పీపీపీ విధానంలో అయితే రాబోయే రెండేళ్లలో కాలేజీల నిర్మాణాలు జరిగి అందులో 1750 సీట్లు త్వరగా మన విద్యార్థులు పొందుతారు...9. కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలో ఆ ప్రభుత్వం నిర్మిస్తున్నది.. అలాగే అనేక రాష్ట్రాల్లో పీపీపీ విధానం జరుగుతుంది.. 10. గత చంద్రబాబు పాలనలో జేగురుపాడు విద్యుత్ ప్లాంట్లు పీపీపీ విధానంలో నిర్మించారు, 33 ఏళ్లు పూర్తి అయినందున అది నేడు ప్రభుత్వ పరమైంది... 11.గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం.. విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్.. 12.జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటుంది వాస్తవం...13.1995-2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూ డివిజన్ కొక ఇంజనీరింగ్ కాలేజీ పెట్టడం వలనే కదా నేడు రాష్ట్రంలో డాక్టర్ల కొరత లేకుండా ఉంది. అలాగే ప్రతి నలుగురు ఎన్.ఆర్.ఐలో ఒకరు తెలుగువారు ఉన్నారంటే అది ఆనాడు చంద్రబాబు తీసుకున్న మంచి నిర్ణయం...14.నేడు ఏపీలో 18 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, మరో 18 ప్రైవేట్ మెడికల్ కాలేజీలతో సమతూకంగా ఉందంటే అది చంద్రబాబు అనుసరించిన హైబ్రిడ్ విధానం. 15.చైనా,వియాత్నాం హైబ్రిడ్ విధానం అమలు పరచడం వల్ల ఆ దేశాలు ప్రముఖ ఆర్థిక శక్తులుగా నేడు విలసిల్లుతున్నవి- క్యూబా, నార్త్ కొరియా దేశాలు పిడివాదం వల్ల, హైబ్రిడ్ విధానం అవలంబించక పోవడం వల్ల వెనకబడి పోయాయి... 16.మెడికల్ కాలేజీల పేరుతో జగన్ చేస్తున్నది రాజకీయ స్వార్థ ప్రయోజనాలకే గాని రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదనేది వాస్తవం. 17.నీతి ఆయోగ్ రిపోర్ట్ ప్రకారం వైద్య, ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు పాలన (2014- 19)లో 4 వస్థానంలో ఉన్న ఏపీని, జగన్ పాలన (2019-24)లో 10వ స్థానానికి దిగజార్చింది.. 18.చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీని స్థాపించలేదని జగన్ ముఠా చేసే ప్రచారం పచ్చి అబద్ధం. చంద్రబాబు, ఎన్టీఆర్ పాలనలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, ప్రస్తుత నవ్యాంధ్రలో 28 మెడికల్ కాలేజీలు స్థాపించింది నిజం,. చంద్రబాబు సంకల్పం హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం అనేది బహిరంగ సత్యం. వైద్య కళాశాలలో పై కోటి సంతకాల పేరుతో వైసిపి నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జిఅన్నారు ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కదలి భీమేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ పల్లి ఏసు, బూసి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి మహా పర్వదినానికి ముస్తాబవుతున్న జనార్ధన స్వామి ఆలయం ఉత్తర ద్వారానికి మెరుగులు


**ఆలమూరు, (రాజధాని వార్తలు):** ధనుర్మాసంలో విష్ణు ఆరాధన మోక్షదాయకమని మన పురాణాలు తెలియజేస్తున్నాయి. శ్రీ మహా విష్ణువు ఏకవింశతి అవతారాల్లో ఒకటైన జనులను పాపకర్మాల నుంచి ఉద్ధరించే జనార్ధన స్వామివారిని మార్గశిర, ధనుర్మాసాల్లో దర్శించుకోవడం ద్వారా ధార్మికమైన కోరికలు నెరవేరతాయని, స్వామి వారి కృపాకటాక్షాలు లభిస్తాయని పురాణాలు తెలుపుతున్నాయి. అందుకే భక్తులు అధిక సంఖ్యలో నవ జనార్ధన ఆలయాలను ధనుర్మాసంలో దర్శించుకుంటారు. నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో ఈనెల 30వ తేదీన రానున్న వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తెలిపారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారని, ఆలయ అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు, అంగర రంగాచార్యులు వైకుంఠ ఏకాదశి మహా పర్వదినం రోజు




అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఉత్తర ద్వారానికి మెరుగులు దిద్దినట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఏ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# శ్రీ క్షేత్రంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవం ప్రారంభం

**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ గోదా అమ్మవారు తులసీ వనంలో విష్ణుచిత్తుల వారికి దొరికే సన్నివేశం ఆలయ అర్చక స్వాములు కన్నుల పండుగగా గావించారు. ఈ ఉత్సవంలో దేవా లయం ధర్మకర్తల దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan